అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 19 డిసెంబర్ 2023 పేజీలు : 04

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం

- స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రారంభం - జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఆరోగ్యశ్రీ కార్డు అందచేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, ప్రజాప్రతినిధులు , వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, ప్రజాప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి సోమవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించడాన్ని ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీజర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీని ప్రారంభించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న వీడియోకాన్ఫరెన్స్‌లో అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో పాటు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్‌పి అన్బురాజన్, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, ఆర్టీసి జోనల్ చైర్మన్ మంజుల, డిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా మైనార్టీ చైర్‌పర్సన్ సైఫుల్లా, మార్కెట్‌యార్డుచైర్మన్ ఫయాజ్, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబిదేవి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఐఒ యుగంధర్, వైద్యఆరోగ్య శాఖ అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇక నుండి డాక్టర్ వైఎస్ఆర్ ఆర్యోశ్రీ కింద 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం, కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ గురించి జిల్లాలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యశ్రీయాప్‌ను ప్రతి ఒక్కరి సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద 3,257 వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 45 ప్రైవేటు ఆసుపత్రులు, 51 ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకంలో ఎంప్యానెల్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద 3,13,382 మంది లబ్దిదారులు, 662.80 కోట్ల లబ్ది పొందారన్నారు. కోవిడ్-19 సమయంలో 15,662 మంది రోగులు చికిత్స పొందారని, వారికి 52.142 కోట్ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యఆసరాకింద 97,412 మంది రోగులు ప్రయోజనం పొందారని వారి కోసం 72.08 కోట్లు ఖర్చు చేశారన్నారు. కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీకార్డులను లబ్దిదారులు ఉపయోగించుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్-2 కార్యక్రమం జనవరి నెల నుండి ప్రారంభం కానుందన్నారు. ఇందులో మెడికల్ క్యాంపులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పోరేట్ వైద్యం అందించే విషయంలో మరిన్ని మెరుగులు దిద్దుతూ ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలురాయిని తీసుకరావడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం ఎంతో గొప్ప విషయమని ఇది సిఎం జగనన్నకే సాధ్యమైందన్నారు. అనంతరం కొత్త ఫీజర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, జెడ్పిచైర్‌పర్సన్‌లు అందచేశారు. అనంతపురం నగరంలోని అరవిందనగర్‌కు చెందిన శ్రీనివాసులునాయక్ మాట్లాడుతూ స్మార్ట్ ఆరోగ్యశ్రీ పథకంలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఆరోగ్యశ్రీ కార్డు తీసుకోవడం చాలా ఉపయోగపడుతుందన్నారు. తాను ప్రైవేటు టీచర్‌గా పనిచేస్తున్నానని తన భార్య ఇద్దరం వికలాంగులమని తమకు కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు అందించారన్నారు. తమలాంటి పేదలకు ఏదైనా జబ్బు చేస్తే పెద్దఎత్తున డబ్బు ఖర్చు చేయలేని పరిస్థితి వుండేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం ఎంతో గొప్ప విషయమని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే..

- అప్పటికీ ఇప్పటికీ తేడాను గమనించండి - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సంక్షేమ పథకాల ప్లెక్సీని ఆవిష్కరిస్నుత్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 66, 69 సచివాలయాల పరిధిలో సోమవారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాతో పాటు సచివాలయాల పరిధిలో ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలన కొనసాగుతోందన్నారు. కరోనా వంటి విపత్తులో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజలకు అందించి అండగా నిలిచామన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో అనంతపురంనగర రూపురేఖలుమార్చేలక్ష్యంతో రూ.800 కోట్లతో నగరంలో అభివృద్ధి చేపట్టామన్నారు. నగరంలోని సోమనాథ్‌నగర్ రోడ్డును రెండు నెలల్లో నిర్మాణం పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు చేయలేని అభివృద్ధి సంక్షేమాన్ని నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు రాష్ట్రంలోరాకుంటే సంక్షేమం, అభివృద్ధి ఆగిపోతుందని హెచ్చరించారు. గత నాలనకు ప్రస్తుత పాలనకు తేడాను గమనించాలని ప్రజలకు సూచించారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రతిపక్ష పార్టీలు కల్లిబొల్లి మాటలతో మీ ము ందుకు వస్తున్నారని వాటిని నమ్మవద్దని సూచించారు. మరోమారు వైసీపీని ఆదరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, క్లస్టర్ కన్వీనర్లు రమణారెడ్డి, మధుసూధన్‌గౌడ్, కార్పోరేటర్లు రాజేశ్వరి, శ్రీనివాసులు, సైఫుల్లా బేగ్, శేఖర్‌బాబు, ఇషాక్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లింగాల శివశంకర్‌రెడ్డి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నాయకులు దాదాఖలందర్, రాధకృష్ణ, రామచంద్ర, చిన్నపరెడ్డి, తలారి నవీన్, భారతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలను పరిశీలించిన ఎమ్మెల్యే

తోటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ,రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ నుంచి లిఫ్ట్ ద్వారా త్రాగు, సాగు నీటి అవసరాలకు మడుగుపల్లి కుంటలకు నీటిని అందించేందుకు ప్రభు త్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్‌కాలువను, అలాగే పుట్లూరుమండలం మడుగుపల్లి గ్రామంలో భయన్న కుంటను అది.కారులతో కలిసి పరిశీలించారు. హెచ్ఎల్‌సి కెనాల్ నుంచి కుంట ల్లోకి నీటిని సరఫరా చేసే ప్రతిపాదిత అంశాలపై వారితో చర్చిం చారు. దాదాపు 5.40 కోట్ల అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన పలు అభ్యంతరాలపై అధికార లుతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చర్చించారు. త్వరితగతిన సమగ్ర నివేదిక అందించాలని వారిని ఆదేశంచారు. రైతన్నలకు సాగు, తాగునీటి కొరత లేకుండా చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రకాలుగా కృషిచేస్తు న్నారన్నారు. హెచ్ఎల్‌సి కెనాల్ నుంచి కుంటలకు నీటిని అందించడం ద్వారా నీటి కొరత లేకుండా రైతులు ప్రజలు సంతోషంగా ఉంటాన్నా రు. ఈ కుంటలకు నీటిని అందిం చడం ద్వారా చుట్టుపక్కల గ్రామాలు అయి న జంగంరెడ్డిపేట, ఎల్లుట్ల, పడుగు పల్లి, మూగే తిమ్మంపల్లి గ్రామాల రైతు లకు తాగునీటి కొరత తీరనుందన్నారు. ఆమెతోపాటు స్థానిక ప్రజా ప్రతి నిధులు, అధికారులు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి - ఎమ్మెల్యే

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 16వ వార్డులో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరిం చడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమ స్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ రాష్ట్రంలో అర్హులై న వారందరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

హాట్..హాట్‌గా.. వైసీపీ రాజకీయం

మంత్రి ఉషాశ్రీ చరణ్ ,ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

- రాయదుర్గం, కళ్యాణదుర్గం స్థానాల్లో కొత్తవారికి అవకాశం ఇవ్వనున్నారా..
- మంత్రి ఉషాశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి మళ్లీ టికెట్లు లేనట్లేనా..?
- విజయవాడలో కాపు మకాం..

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా రాయదుర్గం, కళ్యాణదుర్గం శాసనసభ స్థానాలకు వైసీపీ తరుపున వచ్చే ఎన్నికల్లో కొత్త అభ్యర్థులను బరిలోకి దింపేందుకు వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతోందని వేడివేడిగా చర్చ జరుగుతోంది. కొందరు ముఖ్యులకు పార్టీ ముఖ్యులు ఫోన్ చేసి మీరు బరిలోకి దిగుతారా అని కూడా అడుగుతుండటం వైసీపీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. రాయదుర్గం స్థానం నుంచి రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, కళ్యాణదుర్గం శాసనసభ స్థానం నుంచి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఆప్తుడైన ఎమ్మెల్యేల్లో వీరిద్దరు కూడా ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పార్టీ కార్యకర్తలు, సొంతపార్టీ నాయకుల్లో వ్యతిరేకత ఉన్న వారిని వివిధ కారణాల వల్ల ప్రజలకు దూరం అయిన వారిని వచ్చే ఎన్నికల్లో బరిలో దింపకూడదని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పడపోత కార్యక్రమం చేపట్టారు. రాయదుర్గం స్థానంలో కాపు రామచంద్రారెడ్డికి బదులు ఇతరులకు అవకాశం ఇవ్వాలని, వైసీపీ అధిష్టాన వర్గం సన్నాహాలు చేస్తూ బళ్లారికి చెందిన ఒక రియల్‌ఎస్టేట్ యజమానిని కూడా సంప్రదించినట్లు తెలియవచ్చింది. కణేకల్లు ప్రాంతానికి చెందిన ఆ రియల్ ఎస్టేట్ యజమాని, బళ్లారి, బెంగుళూరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు పనులు చేసినట్లు తెలియవచ్చింది. ఇదే సమయంలో ఎపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పేరును కూడా వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తోంది. అయితే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఈ ఎన్నికల్లో రాయదుర్గం లేదా కళ్యాణదుర్గం శాసనసభ స్థానం టికెట్‌ను నాకు ఇవ్వాలని, నాకు ఇవ్వని పక్షంలో నా సతీమణి కాపు భారతికి ఇవ్వాలని పార్టీ అధిష్టాన వర్గాన్ని అడుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో కళ్యాణదుర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు నియోజకవర్గంలో వైసీపీ ద్వితీయ శ్రేణికి చెందిన వైసీపీ నాయకులపై కేసులు పెట్టడం, పలు ఇబ్బందులకు గురి చేయడం, క్యాడర్‌ను పట్టించుకోకపోవడం తదతర కారణాల వల్ల వ్యతిరేకత ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కళ్యాణదుర్గం స్థానంలో టిడిపికి బలమైన నియోజకవర్గంగా గుర్తింపు ఉంది. ఈ పరిస్థితుల్లో కళ్యాణదుర్గం స్థానంలో మళ్లీ పాగా వేయాలంటే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైసీపీ అధిష్టాన వర్గం సన్నాహాలు చేస్తోంది. కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి కొత్త అభ్యర్థిగా ఎవరిని బరిలో దింపితే బాగుంటుందన్నది వైసీపీ అన్వేషిస్తోంది. ఆ స్థానంలో వాల్మీకి కురుబ సామాజిక వర్గం ఓట్లు మెండుగా ఉన్నాయి. కళ్యాణదుర్గం స్థానం నుంచి అనంతపురం ఎంపి తలారి రంగయ్యను బరిలో దింపితే ఎలా ఉంటుందన్నది కూడా పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. కళ్యాణదుర్గం ప్రాంతంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న పారిశ్రామిక వేత్త కృష్ణమూర్తి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విధంగా మరికొన్ని పేర్లు పరిశీలిస్తున్నప్పటికీ ఆచితూచి అడుగులు వేయాలని తొందరపాటు చర్యలు తీసుకోకూడదని వైసీపీ ఉంది. మంత్రి ఉషాశ్రీ చరణ్ రాజకీయాల్లోకి వచ్చినప్పుడు రాయదుర్గం ప్రాంతంలో చీరలు పంపిణీ లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టింది. రాయదుర్గం ప్రాంతం నుంచి బరిలోకి దిగాలని మొదట్లో అలా ఆలోచించినట్లు తెలుస్తోంది. అయితే గత ఎన్నికల సమయంలో వైసీపీలో చేరడం, కళ్యాణదుర్గం స్థానం నుంచి బరిలో దిగడం టిడిపి అభ్యర్థిని మట్టి కరిపించడం,రెండో విడతలో జగన్ క్యాబినెట్‌లో చేరిపోయింది. ఆంగ్ల భాషలో అనర్గలంగా మాట్లాడే పట్టున్న నాయకురాలుగా ఉషాశ్రీ చరణ్‌కు గుర్తింపు ఉంది. ఈ పరిస్థితుల్లో ఉషాశ్రీ చరణ్ సేవలను వినియోగించుకునేందుకు హిందూపురం ఎంపి టికెట్టు కానీ, రాయదుర్గం అసెంబ్లీ టికెట్టు కానీ ఇచ్చినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడుగా ఉన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ పెట్టినప్పుడు అనంతపురం జిల్లా నుంచి వైసీపీలో చేరిన ఎమ్మెల్యేలలో రాయదుర్గం నుంచి కాపు రామచంద్రారెడ్డి, అనంతపురం నుంచి గురునాథరెడ్డిలు ఉన్నారు. వీరిద్దరే అనంతపురం జిల్లా నుంచి కాంగ్రెస్‌కు రాజీనామా చేసి మళ్లీ వైసీపీ తరపున పోటీ చేసి ఉప ఎన్నికల్లో గెలిచారు. బళ్లారి గనుల యజమాని గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబంతో వైఎస్ కుటుంబానికి మంచి అనుబంధం ఉండేది. గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబంతో కాపు రామచంద్రారెడ్డికి గతంలో మంచి సంబంధాలు ఉండేవి. ఈ నేపథ్యంలో కాపు రామచంద్రారెడ్డి వైసీపీలో చేరి రాయదుర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రస్తుతం రాయదుర్గం నియోజకవర్గంలో కాపు రామచంద్రారెడ్డికి వివిధ కారణాల వల్ల వ్యతిరేకత ఉందని ఆయన స్థానంలో కొత్తవారికి అవకాశం ఇవ్వాలని పార్టీ ఆలోచిస్తోంది. ఈ పరిస్థితుల్లో కాపు రామచంద్రారెడ్డి సేవలను గుర్తించి కళ్యాణదుర్గం శాసనసభ స్థానం టికెట్‌ను కాపు రామచంద్రారెడ్డి సతీమణి కాపు భారతికి ఇచ్చినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. కాపు భారతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొని గుర్తింపు సాధించింది. ఈ పరిస్థితుల్లో కాపు కుటుంబానికి మళ్లీ కళ్యాణదుర్గం టికెట్టు ఇస్తారా అన్నది చెప్పలేని పరిస్థితి. అయితే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం ఒకటే చూస్తున్నాడని నా వాళ్లు.. మా వాళ్లు.. ఎక్కడా చూడకుండా వచ్చే ఎన్నికల్లో గెలుపు ధ్యేయం పెట్టుకున్నందున పాదచరిత్రను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణలోకి తీసుకోలేడని, ఒక వైసీపీ నాయకుడు అభిప్రాయ పడ్డారు.

స్పందన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను వేగవంతంగా పూర్తి పారదర్శకతతో పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశ మందిరంలో ప్రజలనుండి జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి తదితరులతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 264 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అర్జీల వివరాలకొన్ని ఇలా ఉన్నాయి. బత్తలపల్లి మండలం కోడెకుండ్ల గ్రామంలో బిసి కాలనీకి చెందని శ్రీరాములు తనకున్న సర్వే నెంబర్ 80-18, ప్లాట్ నెంబర్ 26కు సంబంధించి సర్వే చేయించాలని పేర్కొంటూ అర్జీసమర్పించారు. పెనుకొండ మండలం కురుబ వాండ్లపల్లికిచెందిన పెద్దక్క బైరాపురం గ్రామ సర్వే నెంబర్ 380-2లో 1.86 ఎకరాల భూమి ఉందని, 1997లో ఈభూమి కొనుగోలు చేశామని, వెంకటరెడ్డి (లేట్)భార్య నారాయణమ్మ లెటర్ 22ఎ క్రింద రిజిస్ట్రేషన్‌కు వీలు కలదని, కావున దయ చేసి రిజిస్టర్‌చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. అదే విధంగా పలువురు వివిధ సమస్యలపై తమతమ అర్జీలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చిన్న పొరపాట్లకు కూడా తావివ్వకండి

- ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎలక్టోరల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:

ఓటర్ల జాబితా చేర్పులు,మార్పులు సవరణకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా తావివ్వవద్దని ఎలక్ట్రోరల్ అర్జర్వర్, ఎపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబుతోకలసి ఓటర్లజాబితా సవరణపై ఈఆర్ఓ, ఎఇఆర్ఓలతోసమీక్షా సమావేశంను సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్యలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రికార్డులు పక్కాగా నిర్వహించాలని, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా తు.చ.తప్పకుండా ప్రొసీజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితాతయారుచేయాలని సూచించారు. ఎలాంటిచిన్న తప్పులు జరిగినా ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తుందని,సంబంధిత ఈఆర్ఓ, ఎఇఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాదర్శకంగా వివిధ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో తొలగింపులు, నమోదుపై సాధారణ రీతిలో నోటిమాటగా కాకుండా నిర్దిష్టమైన ఆధారాలతో ఫిర్యాదులు అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ప్రతినిధ్యం చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం సంబంధిత వ్యక్తులపై కూడా చర్యలుతీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఆరోగ్యకరమైన ఓటరుజాబితా రూపొందించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, 18, 19 సంవత్సరాల వయస్సు ఉన్న వారి ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి, పుట్టపర్తి భాగ్యరేఖ, మడకశిర, పెనుకొండ, ధర్మవరంకదిరి, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పైకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పిఎస్ నేతలు

కుందుర్పి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఎస్పైకి స్వాగతం పలుకుతున్న దృశ్యం

మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసిరి పాటి బ్రహ్మయ్యన్న కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కుందుర్పి మండలానికి నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి ఎస్పై టిడి వెంకటస్వామిని తాలూకా మండల కమిటీ నాయకులు మరార్యద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా నాయకుల కృష్ణాపురం బాబు కుందుర్పి మండల ఇన్‌చార్జ్ మూర్తి ఉపాధ్యక్షులు మారుతి గౌరవ అధ్యక్షులు చెలిమప్ప, బసాపురం దుర్గప్ప, చంద్ర, కదరంపల్లి హెచ్.సోమశేఖర్, కె.ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభివృద్ధి వైఎస్ఆర్‌సిపి తోనే సాధ్యం

ఎమ్మార్పిఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ

శెట్టూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా క్రిస్టియన్ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా శెట్టూరు మిద్దె సుధాకర్‌ని ఎంపిక చేసిన శుభ సందర్భంగా సోమవారం నివాసంలో ఎమ్మార్పిఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ, చింతరపల్లి మ ఆజీ సర్పంచు బాబురావు, మాజీ డీలర్ ముత్తరాశి గురు, శెట్టూరు మండల వడ్డెర సంఘం నాయకులు అడవి గొల్లపల్లి శ్రీరాములు మొదలగు వారు దుశ్శాలువా కప్పి, పూలమాలలు వేసి, ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

క్రిస్మస్ సందర్భంగా మానసిక వికలాంగులకు లంచ్ బాక్స్‌లు పంపిణీ

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

లంచ్‌బాక్సులు పంపిణీ చేస్తున్న దృశ్యం

క్రిస్మస్ సందర్భంగా మానసిక వికలాంగులకు లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. కీర్తి శేషులు హెడ్మిస్ట్రెస్ చల్లా లలిత కుమారి జ్ఞాపకార్థం ట్రస్టు వారు వితరణ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, ఎంఈఓ బాబు కళ్యాణదుర్గం నార్త్ ఎలిమెంటరీ పాఠశాలలో భవిత మానసిక వికలాంగుల పిల్లల మధ్యలో ప్రీ క్రిస్మస్ సందర్భంగా అదే పాఠశాలలో హెచ్ఎంగా పని చేసిన చల్లా లలిత కుమారి పేరున జిల్లా వినియోగదారులసంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి ఏర్పాటు చేసిన కార్యక్రమం పిల్లలకు క్రిస్మస్ సందేశం, క్రిస్మస్ కేక్‌ను, లంచ్ బాక్సులు దాదాపు 33 మంది పిల్లలకి అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, ఎంఈఓ, డి.బాబులు ప్రసంగిస్తు మానసిక వికలాంగులని అధైర్య పడక ధైర్యంగా ముందుకు పోవాలని ఇలాంటి వారికి సహాయం చేయాలన్న గుణం చాలా గొప్పదని ఉత్తమ టీచర్ లలిత కుమారి, శ్రద్ధాంజలి ఘటించారు.

సోనా మసిరి బియ్యానికి రోజురోజుకు ధర పెంచుతున్న రైస్‌మిల్ యజమానులు...

పేద, మధ్యతరగతి ప్రజల జేబుకు చిల్లు....సిపిఐ

కణేకల్లు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

సోనా మసూరి బియ్యాన్ని రైస్‌మిల్ యజమానులు రోజు రోజుకు పెంచుతూ సామాన్య మధ్యతరగతి ప్రజలు కొనాలంటే చుక్కలు కనబడుతున్నాయని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్‌పీర్ అన్నారు. ఈ సందర్భంగా గౌస్‌పీర్ మాట్లాడుతూ కణేకల్లు మండల వ్యాప్తంగా వరి పండించే ప్రాంతంలో గతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యానికి ప్రభుత్వం ధర నిర్ణయించగా స్థానికంగా ఉన్న వ్యాపారస్తులు ప్రభుత్వం ధర కన్నా రూ.50ఎక్కువ లేదా తక్కువ కొనుగోలు చేసుకుని రైస్‌మిల్లులో ఆ వరి ధాన్యాన్ని బియ్యముగా మార్చుకుని, ఆ బియ్యాన్ని కూడా ప్రభుత్వం పెట్టిన ధరకే బదుగు, బలహీనవర్గాల, మధ్యతరగతి పేద ప్రజలు వారి నుండి ఆ బియ్యమును కూడా ప్రభుత్వం పెట్టిన ధరకే కొనిపోయేవారన్నారు. స్థానికంగా ఉన్న రైస్‌మిల్ యజమానులు అందరూ సిండికేట్‌గా ఏర్పడి వారే ధాన్యాన్ని కొనుగోలు చేసుకుని, వారివారి సొంత మిల్లుల్లో క్రాసింగ్ చేసుకొని సొంతంగా ధరలు నిర్ణయిస్తున్నారన్నారు. స్థానిక రైస్‌మిల్ యజమానులపై ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ధరలు తగ్గించి ప్రతి ఒక్కరు కొనే విధంగా చూడాలన్నారు. ఈ విషయంపై సంబందిత తహసీల్దార్, కళ్యాణదుర్గం ఆర్డీఓ, జిల్లా డిఆర్‌డిఓ అధికారులు, విజిలెన్స్, ఎన్స్పోర్‌మెంట్ తదితర అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, రాస్తారోకోలు చేస్తామని, ప్రతి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కే.మహబూబ్‌బాషా, పల్లణ సహాయ కార్యదర్శి మన్సూర్, జిఎం బాష, మైనార్టి నాయకులు పి.శర్మన్ వలి, ఎం.సైపుల్లా, పి.హుసేన్, నారాయణస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలేకుర్తి లో జగనే రావాలి... జగనే కావాలి...

కణేకల్లు, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని కలేకుర్తి గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఆ గ్రామంలో గ్రామ సచివాలయలో అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయం పరిధిలో ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ.10కోట్ల 84లక్షల ప్రత్యక్షంగా, పరోక్షంగా నేరుగా లబ్దిదారులకు అందించామన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని పథకాలన్ని వైయస్ఆర్‌సిపి ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ కె.ఉషారాణి, మాజీ ఎంపిపి ఆలేరు రాజగోపాల్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, పిఎపిఎస్ చైర్మెన్ పైనేటి తిమ్మప్ప, స్థానిక సర్పంచ్ బాస్కర్‌రెడ్డి, మరెన్న, ప్రకాష్‌రెడ్డి, మహేంద్ర, ఎర్రిస్వామి, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో నూతన శకంపై విడియోకాన్ఫరెన్స్

అమరాపురం.డిసెంబర్ 18,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీలో 25 లక్షల వరకు చికిత్సలపై నిర్వహించిన విడియోకాన్ఫరేన్స్ నందు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ మునిస్వామి,జడ్పిటిసి స్వాకర్క నరసింహమూర్తి,ఎంపిపి ఈరన్న,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,ఈఓఆర్‌డి నాగమణి,ఎంపిటిసి జయరాలు పాల్గొన్నారు.కొత్త పీచర్లలోతో మేరుగైన ఆరోగ్యశ్రీ కార్డులు సీఎం వైస్ జగన్ చేతుల మీదుగా నేడు పంపీణి చేయడం జరిగింది.జనవరి 1 నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష పేజ్2 వ్యాది నివారణ చర్యల్లో భాగంగా ప్రివెంటివ్‌కేర్‌లో దేశానికి రోల్ మోడల్‌గా ఏపిలో ప్రారంభించారు.

శ్రీ విప్రమలై నవనరసింహస్వామి ఆలయంలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

రాయదుర్గం, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు రామూర్తిస్వామిజి

మండల పరిధిలోని మల్లాపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీ విప్రమలై నవనరసింహస్వామి ఆలయంలో సోమవారం సుబ్రహ్మణ్య షష్టిని పురష్కరించుకొని ఆలయం వద్ద ఉన్న నాలుగుల విగ్రహాలకు ఆలయ ప్రధాన అర్చకులు రామూర్తిస్వామిజి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న నాగుల విగ్రహాలకు ఉదయాన్నే గంగాబిషేకం, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, కుంకుమార్చన, పుష్పఅలంకరణ, మహామంగళహారతి, నైవేద్యం తదితర పూజలు చేపట్టారు. అనంతరం ఆలయం వద్ద ఉన్న అర్చకులు వేదమంత్రోచరణలో స్వామివారికి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు సామాజిక బాధ్యత

హిందూపురం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యుత్ పొదుపు సామాజిక బాధ్యతని విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ భూపతి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపతి మాట్లాడుతూ విద్యుత్‌ను అనవసరంగా ఖర్చు చేయవద్దని, గదుల్లో సహజ సిద్ధంగా వెలుతురు ప్రసరించేలా చూసుకోవాలన్నారు. అన్ని కిటికీలు తెరిచి వుంచాలని, అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని సూచించారు. ఇందులో భాగంగా ఆయన వినియోగదారులకు పలు సూచనలు అందించారు. టివి చూసిన అనంతరం రిమోట్ ఆపినా కూడా కొంత కరెంట్ వృధా అవుతుందని కనుక రిమోట్‌తో కాకుండా కరెంట్ స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్ చార్జింగ్ పెట్టిన అనంతరం పూర్తిగా చార్జర్ నుండి తొలగించడం గాని లేదా స్విచ్ ఆఫ్ చేయడం కానీ చేయాలన్నారు. విద్యుత్‌తో పనిచేసే వాటర్ హీటర్లు, గీజర్ల బదులు సోలార్‌తో పనిచేసే వాటర్ హీటర్లతో నీటిని వేడి చేసుకోవాలని మొదట మీకు ధర ఎక్కువ అని పించినా విద్యుత్ పొదుపుకు ఇది ఉత్తమ మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన చిన్నారి

హిందూపురం టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

గోల్డ్‌మెడల్ సాధించిన సుమియా

పట్టణంలోని వాసవి విన్నర్స్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న సుమియా అనే విద్యార్థిని కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించింది. పట్టణంలోని మోడల్‌కాలనీకి చెందిన పీరా, ఆయేషా దంపతుల కుమార్తె సుమియా ఆదివారం బెంగుళూరులో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించింది. దీంతో విద్యార్థిని సుమియాను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె కరాటే పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా వుందని తెలియచేశారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతు నిరసన

కంబదూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త:

నిరసన చేస్తున్న దృశ్యం

విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ పారమ్‌కు కనుక్షన్ ఇవ్వకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారి,కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కురుబ రవి అనే రైతు సోమవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట అధికారుల తీరును కండిస్తూ నిరసన తెలిపారు.పూర్తి వివరాలలోకి వెళితే రవి అనే రైతు తన భార్య పేరు మీద 2012 సంవత్సరంలో నూతన ట్రాన్స్ పారమ్ కోసం ధరఖాస్తు చేసుకోగా సంభందించిన మెటీరియల్ అధికారులు ఇచ్చనప్పటికి కనేక్షన్ ఇవ్వలేదని రైతు మండిపడ్డాడు,తమ భార్య పేరు మీద ఉన్న 4074 సర్వే నెంబరులో గల 5 ఎకరాల పోలంలో గడిచిన సంవత్సరంలో వెరుశెనగ పంట వేశానని అయితే సరైన సమయంలో వర్షం పడకపోవడంతో పంట మొత్తం ఎండిపోయిందని రైతు వాపోయారు.త్వరగా పని పూర్తి చేస్తామని మన వద్ద నుంచి గతంలో 10 వేలు లంచం తీసుకున్నారు అని భాదను వ్యక్తం చేశారు.న్యాయం చుయకపోతే కళ్యాదుర్గం విద్యుత్ సబ్‌స్టేషన్ ఉదుట నిరసన చేపడుతానని మీడియాకు తెలియజేశారు.పోలంలో బోరు సౌకర్యం ఉన్నప్పటికి ట్రాన్స్‌పారమర్ కనేక్షన్ లేకపోవడం పంట పండించే పరిస్థితి లేకుండా పోయిందని రైతు గోడును వెల్లబెట్టుకున్నాడు.తమకు అన్యాయం చేసిన విద్యుత్ శాఖ అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేస్తున్నాడు.పలుమార్ల విద్యుత్ శాఖ అధికారులకు విషయం తెలియజేసినప్పటికి వారు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారులపై రైతు మండిపడ్డాడు.ప్రభుత్వ నియమనిభందనల ప్రకారం 30 రోజుల్లో ధరఖాస్తు చేసుకోన్న రైతుకు ట్రాన్స్‌పారమర్‌కు కనెక్షన్ ఇవ్వాల్సి ఉండగా 2 సంవత్సరాలవుతున్నప్పటికి ఇందుకు విరుద్దంగా కంబదూరు విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం మండ్డిపడ్డారు.ఇదే విషయాన్ని కోద్ది రోజుల క్రితం అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి ఏమాత్రం చలనం లేదని అన్నారు.ఆధికారులు మతకు న్యాయం చేసేవిదంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.

యోగా పోటీల్లో లేపాక్షి కెజిబివి విద్యార్థినిల ప్రతిభ

లేపాక్షి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

యోగా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినిలు

లేపాక్షి కస్తూరిబా విద్యాలయం విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు విద్యాలయ ప్రత్యేక అధికారి నీలిమ తెలిపారు. ఈ నెల 9,10,11 తేదీల్లో గుంటూరులో రాష్ట్రస్థాయి యోగా పోటీలు జరిగాయి. ఇందులో సత్యసాయి జిల్లాకు చెందిన యోగా జట్టు యోగాసనం క్రియలో విశేష ప్రతిభ కనబరిచారు. సత్యసాయి జిల్లా జట్టులో లేపాక్షి కెజిబివికి చెందిన 6వతరగతి చదువుతున్న అమృత, 9వ తరగతి చదువుతున్న గంగోత్రి, శశికళ, లావణ్యలు ప్రతిభ కనబరిచారు. వారిని కస్తూరిబా విద్యాలయం ఉపాధ్యాయులు, పిడి అభినందించారు.

స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం తగదు

పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎఎస్‌పి ఎన్.విష్ణు

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదుల పట్ల ఎటువంటి అలసత్వం తగదని శ్రీసత్యసాయి జిల్లా అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు ఆదేశించారు. సోమవారం జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఎఎస్ఇ ఎన్.విష్ణు జిల్లా నలుమూలల నుండి విచే ్చసిన ప్రజలకు 31 అర్జీలను స్వీకరించారు.అర్జీదారుల సమస్యలను సావధానంగా విని చట్ట ప్రకారం విచారణ చేసి నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ఎస్‌పి కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్‌ల నందు ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా స్పందన ఫిర్యాదులాగానే పరిగణించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పితో పాటు లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, స్పందన ఎస్ఐలు వెంకటేశులు, శ్రీరాములు సిబ్బంది పాల్గొన్నారు.

మంచిపేరు తెచ్చేలా పనిచేయండి

-ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

ఏయిర్‌పోర్టు సిఐగా బాధ్యతలు స్వీకరించిన బొజ్జప్పను అభినందిస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పోలీస్ శాఖకు మంచిపేరు తెచ్చేలా పని చేయాలని పుట్టపర్తి విమానాశ్రయం సిఐగా బాధ్యతలు చేపట్టిన బొజ్జప్పను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. సోమవారం ఎస్‌పి ఛాంబర్‌లో సోమవారం విమానాశ్రయం సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బొజ్జప్ప ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కడప జిల్లాలో పనిచేస్తూ శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీ అయిన ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఆయనను అభినందించి సమర్థవంతంగా పని చేసి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.

అక్రమ మద్యంపై సెబ్ అధికారుల దాడులు

పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

స్వాధీనంచేసుకున్న అక్రమ మద్యం చూపుతున్న సెబ్ అధికారులు

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం రవాణపై సెబ్ అధికారులు దాడులు కొనసాగుతున్నాయి. జిల్లా పోలీస్ వర్గాలు తెలిపిన మేరుకు దాడుల వివరాలు ఇలా ఉన్నాయి. తనకల్లు సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి నుండి 27 కర్ణాటక మద్యంపాకటెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. పుట్టపర్తి సెబ్ ఇన్‌స్పెక్టర్ ఒక ముద్దాయి వద్ద నుండి 24 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు పెనుకొండ స్టేషన్ పరిధిలో ఒక ముద్దాయి వద్ద నుండి 47 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అలాగే కదిరి సెబ్ పరిధిలో మారవ తాండా ఒక ముద్దాయి వద్ద నుండి 06 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

జిల్లా ఎస్‌పికి అభినందనల వెల్లువ

పుట్టపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఎస్‌పిని అభినందిస్తున్న పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది దృశ్యాలు

ప్రతిష్టాత్మక డిజిపి కమాండేషన్ డిస్క్ గోల్డ్ మెడల్ అవార్డు సాధించిన శ్రీసత్య సాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. సోమవారం పలువురు పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది ఎస్‌పి ఛాంబర్‌లో ఎస్‌పి మాధవ రెడ్డిని శాలువలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలియజేశారు. ప్రతిష్టాత్మక డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డును డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం తెలిసిందే. ఎస్‌పికి అభినందనలు తెలిపిన వారిలో ఎఆర్ డిఎస్‌పి జెడ్ విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఎస్‌బి సిఐ రవీం ద్రారెడ్డి, సూరింటెండెంట్ నాగరాజు, మురళీ, మహబూబ్‌బీ, రవీం ద్రారెడ్డి, ఆర్ఐలు టైటాస్,రాజశేఖర్ రెడ్డి, నారాయణ ఆర్ఎస్ఐలు రాజు, ప్రదీప్ సింగ్, డిపిఓ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ ఫేర్

కొత్తచెరువు, డిసెంబర్ 18, ప్రభాతవార్త

సైన్స్ ఫేర్‌లో నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు దృశ్యాలు

మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాల నందు సోమవారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మండల స్థాయి సైన్స్ ఫేర్ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఓ జయచంద్ర మాట్లాడుతూ, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థుల యొక్క ప్రాజెక్టులను జిల్లా స్థాయి సైన్స్ ఫేర్‌కి ఎంపికయ్యాయని, వ్యక్తిగత విభాగంలో గ్లోబల్ వార్మింగ్‌లో అత్యుత్తమ ప్రాజెక్టును ప్రదర్శించినందుకు బండ్లపల్లి జడ్పిహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి కె.సాత్విక్ ఎంపికయ్యారని, గైడ్ టీచర్ యు.ఉమాదేవి గ్రూపు విభాగం కొత్తచెరువు జడ్పి ఉన్నత పాఠవాల 8వ తరగతి విద్యార్థులు జె.నిఖిత, పి.జిగ్నులు సేవ్ ఎర్త్=సేవ్ ఎనర్జీ, సేవ్ అవర్‌లైఫ్, ప్రాజెక్టులో అత్యుత్తమ బ్రతుకు కనబరించినందుకు ఎంపికయ్యారు. గైడ్ టీచర్ గోపాలకృష్ణ జిల్లా స్థాయికి ఎంపికైనా విద్యార్థులను ఎంఇఓ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

- బాబు పాలనలో చేసిందే అభివృద్ధి నేటికీ కనబడుతోంది ఉన్నం వరలక్ష్మి

శెట్టూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ప్రజలతో మాట్లాడుతున్న వరలక్ష్మి

మండల పరిధిలోని అడవి గొల్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, కోడలు ఉన్నం వరలక్ష్మి, టిడిపి నాయకులు విస్తృత ప్రచార కార్యక్రమం, అనంతరం ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటింటికీ తిరుగుతూ చీర గాజులు, పసుపు కుంకుమ ఇచ్చి మనం చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకతను, అదే విధంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా వారికి అందే ప్రయోజనాలను తెలియజేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు కచ్చితంగా అమలు చేస్తారని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం గ్రామాల్లో ఎక్కడ చూసినా చంద్రబాబు చేసిన అభివృద్ధి కనబడుతుంది. జగన్ పాలనలో 4 ఏళ్లలో అభివృద్ధి శూన్యం, కాబట్టి మనంతా సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో తెలుగుదేశాన్ని గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కవిత, మాజీ మండల కన్వీనర్ గురు ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రంగప్ప, బోయ రామకృష్ణ, అంన్‌రెడ్డి, వడ్డే నాగన్న చిత్రయ్య మల్లేష్ నాగరాజు గంగప్ప, ఈశ్వరప్ప, రామాంజినేయులు, గంగన్న, బోయ తలారి పాతన్న, సోమశేఖర్, రాధాకృష్ణ, వీరేష్, దుర్గప్ప, కిష్టప్ప, నాగేంద్ర, మల్లేష్, బొమ్మన్న, చంద్ర, మాజీ సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ మారుతి ప్రసాద్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ అమిర్‌బాషా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమానికి డుమ్మా కొడుతున్న వ్యవసాయ అధికారులు

శెట్టూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఉదయం 12 గంటలైనా స్పందన కార్యక్రమానికి హాజరుకాని వ్యవసాయాధికారులు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్పందన కార్యక్రమానికి వ్యవసాయాధికారులు పాల్గొనకుండా ఇదొక సోమవారమే కాదు ప్రతి సోమవారం జరిగి స్పందన కార్యక్రమానికి శెట్టూరు మండల వ్యవసాయ అధికారులు మాత్రం పాల్గొనకుండా వారు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వారు స్పందన కార్యక్రమానికి హాజరైన కూడా కేవలం ఐదు నిమిషాలు మాత్రమే ఆ ఒక కార్యక్రమాన్ని కేటాయిస్తూ మిగతా సమయాన్ని వారి స్వలావల కోసం ఉపయోగిస్తున్నారు. అన్నది మండల ప్రజల యొక్క ఉద్దేశం ఎందుకంటే టమీ ఇప్పటి వరకు ఎక్కడకానీ వ్యవసాయానికి సంబంధించిన ఏ ఒక కార్యక్రమాన్ని కూడా మీరు ఎక్కడ కూడా చేయలేదు మీరు పాల్గొన లేదు. మండలంలోని మెజార్టీ పంచాయితీకి సంబంధించిన రైతులకు కనీసం తమ మండలానికి సంబంధించిన వ్యవసాయ అధికారి ఎవరో కూడా ఇప్పటి వరకు తెలియదు. ఎందుకంటే వీరు ఎప్పుడు కూడా రైతులకు అందుబాటులో లేరు. ఇదే విషయంపై పలు మార్లు పేపర్లు వచ్చిన కూడా స్పందించ

వ్యవసాయ భూములు అడ్డాగా ఎటువంటి అనుమతి లేకుండా జోరుగా వ్యవసాయేతర వ్యాపారాలు

- కూడేరులో వ్యవసాయ భూముల్లో యదేచ్ఛగా వ్యవసాయేతర వ్యాపారాలు - వ్యవసాయ భూముల్లో ఎటువంటి ల్యాండ్ కన్వర్షన్ లేకుండా వాణిజ్య సంబంధమైన వ్యాపారాలు - చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు

కూడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కూడేరు మండలం స్థాయి మండల కేంద్రంలోని కూడేరు రెవెన్యూలో సర్వే నెంబర్ 279-1 విస్తీర్ణం 5 ఎకరాలు గల భూమి వెల్ లాండ్‌లో నమోదై ఈ భూమి ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూమిగా నమోదైంది. ఈ భూమి పూర్తిగా వ్యవసాయం భూమి ఈ భూమి ఎండిఓ ఆఫీస్‌కు పంచాయితీ కార్యాల యానికి కూత వేటు దూరంలో ఉన్నది. ఈ వ్యవసాయ భూమిని అక్రమంగా వ్యవసాయేతర భూమిగా చేసుకుంటూ ఫంక్షన్ హాల్‌ను నడుపుతున్నారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకుని వాణిజ్య వ్యాపార సంబంధమైన పనులు చేయడానికి ఈ భూమి ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూమి ప్రభుత్వ భూమిగా నమోదు ఉన్నందున ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోని ఆర్ఎస్ఆర్‌లో పట్టాదారు కాలంలో చుక్కలను తొలగించుకోవడానికి నిషేధిత జాబితాలోనే సెక్షన్ 22 ఏ కింద ఎన్ఓసి తీసుకోవాల్సి ఉంటుంది.

కానీ సర్వే నెంబర్ 279-1 ఎటువంటి ఎన్ఓసి లేకుండా ఎ టువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా క నీసం ల్యాండ్ కన్వర్షన్ లేకుండా పంచాయితీ పర్మిషన్ కూడా లేకుండా ఫంక్షన్ హాల్ పేరుతో వాణిజ్య సంబంధమైన వ్యాపారాలను నడుపుతున్నప్పుడు సమాచారం అలాగే ఇలాంటి వ్యవహారాలలో ఆరుతేరిన కొంత మంది ప్రైవేట్ వ్యాపారస్తులు నకిలీ ఎన్ఓలతో వాణిజ్య సంబంధమైన వ్యాపారాలను నడుపుతున్నట్టు పక్కా సమాచారం మండల కేంద్రంలో కూడేరు పంచాయి తీలో ఇంత జరుగుతున్నా కూడా కనీసం రెవెన్యూ అధికారులు మాత్రం ఏ మాత్రం తెలియకుండా వ్యవహరిస్తున్నారని బయట ఒకరికొకరు చర్చించుకుంటున్నారు. మండల కేంద్ర లో కూడేరు మండల పంచాయితీలో ఇంత జరుగుతున్న కనీసం రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ప్రజల ఒకరికి ఒకరు చర్చించు కుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం అంతేకాకుండా అగ్రికల్చర్ వ్యవసాయ భూములకు రైతుల వేసుకున్న పంటల ఎండిపోతున్న రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను ఇవ్వమని అడుగుతున్న కూడా వ్యవసాయానికి విద్యు త్ ట్రాన్స్ ఫోర్మర్లు ఇవ్వరు కానీ డబ్బుల కోసం లాలూచీపడి విద్యుత్ అధి కారులు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మారక ముందే ఎటువంటి పర్మిషన్లు ఎటువంటి ల్యాండ్ కనెక్షన్లు లేకుండా అటువంటి ఫంక్షన్ హాల్‌కు మాత్రం వాణిజ్య వ్యాపార సంబం ధమైన వ్యవహారాల నడుచుకో వడానికి మాత్రం లాలూచీ పడి అటువంటి ఫంక్షన్ హాల్‌కు మాత్రం సింగల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్లు ఎత్తడంపై విద్యుత్ అధి కారులపై అలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంతా తెలిసి కూడా ఎటువంటి పర్మిషన్ లేని ఫంక్షన్ హాలుకు సింగల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తడం చూస్తూ ఉంటే విద్యుత్ అధికారులపై పలు అనుమానాలకు తావి స్తోంది. అంతేకాకుండా అదే ఫంక్షన్ హాల్‌కు సంబంధించి కూడేరు నుంచి రాయదుర్గం వరకు ఉన్నటు వంటి ఆర్ఎంబి రోడ్డు దాదాపు 82 అడుగుల వెడల్పుతో ఉన్నటువంటి రోడ్డుకు ఫంక్షన్ హాల్ కాంపౌండ్ వాల్లను నిర్మించిన కూడా ఆర్ ఎం బి అదికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ ఎవరు పట్టించుకోక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తున్నట్లు విశ్వ సించిన సమా చారం ఇప్పటికైనా ఉన్నతా ధికారులు లోతుగా ఎంక్వైరీ చేసి వ్యవసాయ భూమిలో ఎటువంటి పర్మిషన్ లేకుండా ఎటువంటి కన్వర్షన్ లేకుండా ఎటువంటి పంచాయితీ పర్మిషన్ లేకుండా వ్యవసాయేతర భూమిగా వాణిజ్య వ్యాపార సంబంధమైన పనులు నిర్వహిస్తున్న ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోయారు.

అనుమతులు లేకుండా రోడ్డు ముందు భాగాన ఉన్న ఫంక్షన్ హాల్

పారుశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సమ్మె బాట

బుక్కరాయసముద్రం, డిశంబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ లో విదులు నిర్వహి స్తున్న పారుశుద్ధ్య కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సోమవారం నిరవదిక సమ్మెప్రారంభించారు. పంచాయితీ కార్మికులకు బకాయి పడ్డ 4 నెలల వేతనాలు ఇవ్వాలని పోస్ట్ శాంక్షన్ మంజూరుచే యాలని కార్మికులకి రెగ్యులర్ చేయాలని పంచాయితీ కార్మికులకు ఇవ్వాల్సిన సోపులు,నూనె, చెప్పులు, బ్లౌజుల తోపాటు కనీస వేతనాలు చెల్లించాలని సమ్మెను ఎపి గ్రామ పంచా యితీ వర్కర్ల యూనియన్ జిల్లాకార్యదర్శి ప్రసాద్ ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శిశివారెడ్డి,ై ఐతు సంఘం నాయకులు సంజీవరెడ్డి,సిఐటీయు మండల కార్యదర్శి నాగేంద్ర, పంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రకొండప్ప, నాగేంద్ర,ఎర్రినాగప్పన,వెంకటలక్ష్మి,లక్ష్మిదేవి బాలప్ప,ఎర్రినాగప్ప, జయకుమార్, కొండన్న,నాగరాజు,తదితిరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న పారుశుద్ధ్యకార్మికులు

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునప్ప, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, మండల అధికారులు పేర్కొన్నారు. సోమవారం అనంత రూరల్ మండలం కొడిమిలో వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం అధికారులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి 15 పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఈ నెల 24 వరకు మండలంలో కొనసాగు తుందని ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 15 పథకాలు వాటీ సార్థకత ప్రజలకు తెలియజేయడమేన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడి కేంద్రంలో ప్రభుత్వం కల్పించే వాటీ గూర్చి,వేద్యం, వ్యవసాయంకు కల్పిస్తున్న సంక్షేమ గూర్చి ప్రజలకు తెలియజేస్తూ ఈ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు నల్లప్ప,ఏఓ సాయిలక్ష్మి. డాక్టర్ సంధ్య,,నాయకులు,సచివాలయ ఉద్యోగులు,వైద్య సిబ్బంది,ఆశావర్కర్లు,వలంటర్లీలు,ప్రజలు,అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

కొడిమిలో వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

తెలుగు అధ్యాపకులకు డా.ఏపిజె.అబ్దుల్ కలాం గురు పురస్కారాలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

గుంటూరు జిల్లా హిందు కళాశాలలోని సుధర్మ ఆడిటోరియంలో ఆదివారం డాక్టర్ చివుకుల హనుమంతరావు ట్రస్ట్, సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్రసాయిలో డా.ఏపిజె.అబ్దుల్‌కలాం విజ్ఞాన్, గురు పురస్కారాల్ని 2023 సంవత్సరానికిగాను ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ నల్ల ఓబిరెడ్డి, వాధులపల్లి ఫిరోజ గార్లకు డా.ఏపిజె అబ్దుల్ కలాం గురు పురస్కారాల్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది కవులు, కళ్ళాకారులు, విద్యా వేత్తలు పాల్గొన్నారు. వివిధ రకాల తెలుగుసాహిత్య, విజ్ఞానం. విద్యా రంగాలలో కృషి చేసిన వారికి వివిధ రకాల పురస్కారాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు చివుకుల సాంబశివరావు, ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కె.రామమోహనరావు, సింహపురి ఖగోళ విజ్ఞాన కేంద్రం అధిపతి వారణాసి దుర్గా ప్రసాద్, ఆంధ్ర తెలంగాణ సిబిఎన్ గ్రూపు చైర్మన్ నాగేశ్వ రరావు, పత్రి వేణుగోపాల్, అపుస్మా రాష్ట్ర నాయకులు కాటూరి వెకంటేశ్వరరావు, సాహిత్య, విజ్ఞాన, విద్యావేత్తలు, పాత్రికేయులు విద్యార్థిని, విద్యార్థులు మొదలగు వారు పాల్గొని, పురస్కార గ్రహీతలను అభినందించడం జరిగింది.

పురస్కారాలు అందుకుంటున్న అధ్యాపకులు ఓబిరెడ్డి, ఫిరోజ

ఉద్యోగులను వేదిస్తే వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదు

- అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెకు మద్దతు తెలిపిన తెలుగు మహిళా రాష్ట్రప్రధాన కార్యదర్శి స్వప్న

అనంతపురం అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నదగరంలోని కలెక్టరేట్‌కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవదిక సమ్మెకు తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, సంపూర్ణ మద్దతు తెలి పారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయ మీదుట ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్ల వద్దకు వెళ్లిమ ద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టి.స్వప్న మాట్లాడుతూ.. అంగన్ వాడీ వర్కర్లు హెల్పర్లను వేధిస్తే వైసీపీ ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు. అంగన్‌వాడీ వర్కర్లు చేతవెట్టి చాకిరీ చేయించుకుంటూ పని ఒత్తిడి భారంతో మానసి కంగా వేదిసున్నారని ఆరోపించారు. తక్షణం వైసీపీ ప్రభుత్వం వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరిచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు ఎవ్వరూ కూడా అ ధైర్య పడ వద్దని వచ్చేది తెలుగుదేశంపార్టీనే అని అధికారంలోకి రాగానే అంగన్ వాడీ కార్యకర్తలకు అన్ని విధ్గాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అంగన్ వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు టిడిపి తెలుగు మహిళ సంఘం సంపూర్ణమద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్నతో పాటు కార్యనిర్వహక కార్యదర్శి కృష్ణవేణి, ప్రచార కార్యదర్శి కంతా దేవి కార్యదర్శి మహేశ్వరి నగర ప్రధాన కార్యదర్శి జానకీ, మాజీ కార్పోరేటర్లు రాములమ్మ, సరోజమ్మ 46వ బూత్ కన్వీనర్లునాగేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్రప్రధాన కార్యదర్శి స్వప్న

మద్దతు తెలుపుతున్న స్వప్న

ఆదరణ సేవా హోమ్‌కు ఇన్వర్టర్ వితరణ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగరానికిచెందిన జనాబ్ నూరుల్లా సన్ ఆఫ్ జనాబ్ ఖాదర్‌బాషా, ఖుర్సీదా భార్య మదిహా కుమార్తె హరియ రిఫత్, కుమారుడు జైనుల్ అబిదీన్, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి అజాద్‌నగర్‌లోని వృద్ధులు, మహిళలు,ప్రతి భావంతులైన పేద విద్యార్థుల కొరకు సేవలం దిస్తున్న ఆదరణ సేవాహోంనకు నిత్యవసర వస్తువులు అయినటువంటి 20వేలు విలువైన ఇన్వర్టర్‌ను సోదర సమానులు, సామాజిక కార్యకర్త చంద్రయాస్ బ్లడ్ అండ్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవ స్థాపకు లు-మోచి చంద్రశేఖర్ ద్వారా ఆదరణ సేవా హోం వ్యవస్థా పకులు తాడిమర్రి లాల్‌బాషాకి అందిం చారు. ఈ కార్యక్రమంలో మానవతా రక్తదా తల కన్వీనర్ తరిమెల అమర్ నాథ్‌రెడ్డి, కందుకూరు షేక్ నబిరసూల్, గరీబ్ కా దర్ద్ జీలస్, జమాతే ఇస్లా మే హింద్ హాజీ పీరా, మమత కన్వీనర్ నవీన్ కుమార్ పాల్గొన్నారు. తమ హోం కొరకు అందించిన దాతలకు హోం సిబ్బంది కృతజ్ఞతలు తెలియ జేశారు.

ఇన్వర్టర్‌ను వితరణ చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపిన విజయశ్రీరెడ్డి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని కలెక్టరేట్‌కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరవదిక సమ్మెకు అనంతపురం తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయశ్రీ రెడ్డి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వర్కర్ల హెల్పర్ల పట్ల నిర్లక్ష్యానికి వైసీపీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్క ర్లు చేత వెట్టి చాకిరీ చేయించుకుంటూ అనవసరమైన యాప్‌లను తీసుకొచ్చి పని ఒత్తిడి భారంతో మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని వచ్చేది తెలుగుదేశం పార్టీనే అని అధికారంలోకి రాగానే అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్య లను పరిష్కరిస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ వర్కర్లు చేస్తున్న నిరవదిక సమ్మెకు టిడిపి తెలుగు మహిళా సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

విజయశ్రీరెడ్డి

యుద్ధభేరి మహాసభను జయప్రదం చేయండి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణకు వచ్చేపార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని, అదే విధంగా మాదిగల నిరుపేద కుటుంబాలకు మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాదిగల సమస్యలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా జనవరి 31వ తారీఖున ఛలో విజయవాడ, యుద్ధబేరి మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎఫ్ నాయకులు కుళ్లాయప్ప, నాగరాజు, పెద్దన్న, ఆర్.శ్రీనివాసులు, నరసింహులు, మల్లేషు తదితరులు పాల్గొన్నారు.

వేమన పద్య పోటీలను జయప్రదం చేద్దాం

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

తెలుగు భాషకు, సమాజ వికాసానికి జీవం పోసిన వేమన పద్యాల పోటీలను జయప్రదం చేయాలని వేమన ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాదా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 19న వేమన జయంతి సందర్భంగా వంద విద్యా సంస్థలలో వేమన పద్య పోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నానని ఆసక్తి ఉన్న పాఠశాలలు, కళాశాలల వారు 9963917187 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఆయా పాఠశాలలకు ప్రశంసా పత్రాలు, వేమన పుస్తకాలు, మెడల్స్ అందజేస్తామని వేమన ఫౌండేషన్ సభ్యులు కృష్ణారెడ్డి, లోకన్న, జలీల్, జానకీ, రవికుమార్ తెలిపారు.

నేడు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేది నగరంలోని రాజేంద్ర మున్సిపల్ కార్పోరేషన్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్న డిఈఓ వి.నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన 76 ప్రాజెక్టులు ప్రదర్శనలో పాల్గొంటున్నాయని, రాష్ట్రస్థాయికి 9 ప్రాజెక్టులను ఎంపిక చేయాల్సి ఉందని, ఈ నెల 28 నుంచి 29 వరకు కడపలో రాష్ట్రస్థాయి ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఏపిజె అబ్దుల్ కలాం గురు పురస్కారం అందుకున్న ఓ బిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళా శాలలో పని చేస్తున్న ఓబిరెడ్డితోపాటు ఫిరోజలు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం గురు పురస్కారాలను అందు కున్నారు. గుంటూరు జిల్లా హిం దూ కళాశాలలో డాక్టర్ చివు కుల హనుమంత రావు ట్రస్టు, సైన్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థా యి డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం విజ్ఞాన్ గురు పురస్కారాలు వీరిద్దరు అందు కున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి కవులు, కళాకారులు అధ్యాపకులు పాల్గొన్నట్లు వారు పేర్కొన్నారు. పలువురు ప్రముఖుల చేతులు మీదుగా ఈ అవార్డులు అందుకోవడం జరిగిం దని వారు తెలిపారు. ఈసందర్భంగా వీరిని పలువురు అభినందించారు.

సన్మానం పొందుతున్న ఓబిరెడ్డి

ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతా రామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరు కుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

కదిరిలో ఉద్రిక్తతకు దారి తీసిన బిజెపి ధర్నా

ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించాలి - సబ్ స్టేషన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన నాయకులు - బిజెపి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డిని అడ్డుకున్న పోలీసులు - అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌ఖు తరలింపు - బజాతీయ రహదారిపై బైటాయించిన బిజెపి నాయకులు

జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బిజెపి నేతలు

కదిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు

కదిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

బీజేపి ఆధ్వర్యంలో చేపట్టిన విద్యుత్ చార్జీల ఉద్యమ మహా ధర్నా ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. సోమవారం పట్టణంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలపై మోపిన విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారథులు పాల్గొని సబ్ స్టేషన్‌లోకి వె ళ్లేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ధర్నా ప్రదేశానికి చేరుకుని విష్ణువర్ధన్‌రెడ్డిని అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొనడంతో పోలీసులకు, బిజెపి నాయకులకు తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. విష్ణువర్ధన్‌రెడ్డితోపాటు ఆ పార్టీ నాయకులను అరెస్టు చేసి టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం జాతీయ రహదారిపై బైటాయించి వైకాపా ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలపై 3వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కిన వైకాపా సర్కార్ వివిధ చార్జీల పేరుతో ప్రజలపై పెనుభారం మోపారని ఆరోపించారు. తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, పిటి ఆంజినేయులు, వెంకటేష్, సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షులు డిఎల్ ఆంజినేయులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీటెక్ అమ్మాయి ఆత్మహత్య

బుక్కరాయసముద్రం డిశంబర్ 18 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని ఎస్ఆర్ఐటీఐ ఇంజనీరింగ్ కాలేజ్‌లో బీటెక్ సెకండియర్ చదువుతున్న కవిత సూసైడ్ నోట్ రాసి హాస్టల్లో ఎవరులేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కవిత తోటి విద్యార్థులు గమనించి కిందకు దింపి కొనూపిరితో ఉండడంతో అనంతపురంలోని సవేరా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందినది.మృతురాలు కవిత పుట్లూరు మండలం,ఎ.కొండపురం గ్రామానికి చెందినవారు గుర్తించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచే యుచున్నారు.

ఆఆత్మహత్య చేసుకున్న యువతి

కబడ్డీ పోటీల్లో ఛాంపియన్స్‌గా నిలిచిన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ఈ నెల 14,15,16 తేదీల్లో అనంతపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ పాఠశాలల మైదానంలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో తాడిపత్రి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కబడ్డీ, 100 మీటర్లు, 200మీటర్లు, 400 మీటర్ల పరుగుపందెం, శాట్‌ఫుట్, లాంగ్‌జంప్, బ్యాడ్మింటన్‌లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ శైలేంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100మీటర్ల పరుగుపందెంలో దిలీల్ అనే విద్యార్థి మొదటి స్థానం, 400 మీటర్ల పరుగుపందెంలో కిరణ్ మొదటిస్థానం, శాట్‌ఫుట్‌లో షెక్షావలి మొదటి స్థానం సాధించారన్నారు. 200 మీటర్ల పరుగుపందెంలో మూడవస్థానం, లాంగ్‌జంప్‌లో రెండవ స్థానంలో దిలీప్ నిలిచాడన్నారు. శాట్‌ఫుట్‌లో నరేష్ అనే విద్యార్థి మూడవ స్థానం సాధించాడన్నారు. మహిళల షటిల్ బ్యాడ్మింటన్ కళాశాల విద్యార్థినిలు రన్నర్స్‌గా నిలిచారన్నారు. కబడ్డీ పోటీల్లో ఈ సారి కూడా కళాశాల విద్యార్థులు ఛాంపియన్స్‌గా నివడం పట్ల కెప్టెన్ నరేష్, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ ఓబులేసులు ప్రత్యేకంగా అభినందించారు.

ముగ్గురు మట్కా బీటర్లు బైండోవర్

యల్లనూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండలంలో మట్కా రాస్తున్న ముగ్గురు మట్కా బీట ర్లను సోమవారం తహశీల్దార్ కార్యా లయంలో తహశీల్దార్ సుమతి ఆధ్వర్యంలో బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

తహశీల్దార్ వద్ద బైండోవర్ చేయిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే కేతిరెడ్డికి సన్మానం

ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅ

04ATP18_04ATP18.qxd 18-12-2023 PM 11:07 Page 1

అండర్-19 బిసిసిఐ కూచ్ బెహర్ ట్రోఫీ మ్యాచ్ డ్రా - కె.మధు ఆచారి,సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,డిసెంబర్ 18,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ అనంతపురం క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్ర మరియు జార్ఖండ్ జట్ల మధ్య బీసిసిఐ అండర్-19 కూచ్ బెహాన్ ట్రోఫి మ్యాచ్ డ్రాగా ముగిసింది.ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్ 108 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 201 పరుగులు సాధించారు. జిజెఎస్ పృథ్వీరాజ్ 47,పి.ఆదిత్యారెడ్డి 41 పరుగులు చేశారు.జార్ఖండ్ బౌలర్లు తనీష్ 4 తీశాడు.జార్ఖండ్ టార్గెట్ 108 పరుగులు.జార్ఖండ్ రెండవ ఇన్నింగ్స్ 5 ఓవర్లలో ఒక వికెట్ కోలోపయి 13 పరుగులు చేశారు.ఫలితం మ్యాచ్ డ్రాగా ముగిసింది.మ్యాచ్ రిఫరీ కల్నల్ సంజయ్ వర్మ,గజానంద్ వశిష్ట,రాజస్థాన్ నుండి అంపైర్ గౌతమ్ గవాంకర్, ముంబై నుండి అంపైర్ మరియు స్కోరర్లు టి.విజయ్,ఆర్.చైతన్య వీడియో విశ్లేషకుడు వి.చైతన్య నాగ్,జిఎన్ శ్రీనివాస రావు,ఎసిఎల్ఓ పికె సాగర్ చౌదరి.కమిటీ సభ్యులు కె.మధు ఆచారి,హెచ్.రవికాంత్,అన్సార్‌ఖాన్ మ్యాచ్ రిపరీ,అంపైర్లు ,స్కోరర్లు, ఏసిఎల్ఓలు,విడియోఅనలిస్టులకు మెమోంటోలను అందించారు.అనంతపురం క్రికెట్ గ్రౌండ్,అనంతపురం స్పోర్ట్స్ ఆకాడమీలో బిసీసీఐ మ్యాచ్‌లు కేటాయించినందుకు ఏసీఏకు ధన్యవాదాలు తెలిపారు.

మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

మెమోంటో అందిస్తున్న దృశ్యం

ఈసీజన్ 2023-24 సీజన్ కోసం అనంతపురంలో రెండు మ్యాచ్‌లు నిర్వ హించారు.మ్యాచ్ ముగిసిన తరువాత జట్లు తమ తమ స్థానాలకు బయలు దేరుతున్నాయి.అధ్యక్షులు పిఎల్ ప్రకాష్‌రెడ్డి,సెక్రటరీ కె.మధు ఆచారి, జాయింట్ సెక్రటరీ భీమలి ంగారెడ్డి, కోశాధికారి సబ్బీర్ అహ్మద్,ఫుడ్ కమిటీ ఇంచార్జ్ హెచ్.రవికాంత్ అధికారుల ఇంచార్జ్ హెచ్ అన్సార్ ఖాన్,లేషన్ అధికారులు ఆర్,కుమార్, ప్రవీణ్ కుమార్,నారాయణస్వామి సమన్వాయంతో వ్యవహరించారు.

నీలకంఠాపురంలో ఘనంగా సుబ్రహ్మణ్య శష్టి వేడుకలు

మడకశిర టౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా విరాజిల్లుతూ పరిడవిల్లుతూ వస్తున్న నీలకంఠాపురం గ్రామంలోని శ్రీ నీలకంటేశ్వర సామూహిక దేవాల యంలో అంగరంగ వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు జరిగాయి. సుబ్రహ్మణ్య స్వామి షష్టిని పురస్కరించుకొని ఆలయంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి మూలవిరాట్‌కు విశేష అలంకరణతో అలరింపచేశారు. షష్టి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి అర్చకులు పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ నిత్యహోమం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ఆలయ మాడ వీదుల్లో ప్రకారో త్సవం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులతో కలిసి, పెళ్లి కాని బ్రాహ్మ ణులకు వస్త్రాలు సమర్పించి వారి ఆశీర్వాదం తీసుకొన్నారు. ఆలయ కమిటీ చేర్మేన్ సునీత, రఘువీరా దంపతులు తదనంతరం మధ్యాహ్నం షష్టిని పుర స్కరించుకుని సాంప్రదాయ బద్దంగా వస్తున్న బ్రాహ్మణ భోజన కార్యక్రమాల్లో బ్రాహ్మణులు బోజనం తినేసిన, ఎంగిలి ఆకులు (ఎంగిలి పులి విస్తరులు) ఎత్తేసి, వాటిని నెత్తిన పెట్టుకొని నీళ్లల్లో పారేసి మాజీ మంత్రి రఘువీరా సతీమణి సునీత రఘువీర్ షష్టి వేడుకల్లో పాలు పంచుకోవడానికి రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో బ్రాహ్మణులు, భక్త జన సందోషం తర లిచ్చి దైవ కార్యక్రమంలో పా ల్గొని భక్తి ప్రపత్తులు చాటు కున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్య శష్టి వేడుకల్లో పాల్గొన్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

నాడు విద్యావ్యాప్తికి ఎనలేని కృషి.... నేడు చదువుల ప్రమాణాలు మసి

బొమ్మనహాళ్, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధి నాలుగున్నరేళ్లుగా పూర్తిగా కుంటుపడిందని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా మండలంలోని లింగదహాల్ గ్రామంలో టిడిపి హయాంలో అప్‌గ్రేడ్ చేసిన ఉన్నత పాఠశాల వద్ద సోమవారం ఆయన 36వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. మూరుమూల ప్రాంతాల్లో విద్యార్థుల అవసరాలు తీర్చడం కోసం తెలుగుదేశం ప్రభుత్వంలో 12ఎలిమెంటరి స్కూళ్లను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయించామన్నారు. బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు 10వ తరగతి వరకు విద్యను అందించడానికి తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత కూడా తీర్చామని తెలిపారు. ముఖ్యంగా బాలికల ఉన్నత చదువుల కోసం ప్రత్యేకంగా బాలికల జూనియర్ కళాశాలను మంజూరు చేయించానని తెలిపారు. తాను మంజూరు చేసిన ఉన్నత పాఠశాలల భవన నిర్మాణాలను కూడా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పూర్తి చేయలేని దయనీయ స్థితిలో ఉన్నాడని దుయ్యబట్టారు. పేద విద్యా ర్థుల కోసం ఎమ్మెల్యే కాపు చేసిన కృషి ఎంటో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. అక్రమ ఇసుక తరలింపు, కర్ణాటక మద్యం సరఫరా, సహజ వనరులను యధేచ్ఛగా దోచు కోవడం తప్ప నాలు గున్నరేళ్లుగా కాపు చేసిన అభి వృద్ధి శూన్యమన్నారు. నాడు-నేడు కింద ఎన్ని స్కూళ్లు మంజూరు చేయి ంచావో, ఎంత మంది కొత్త ఉపాధ్యాయులను నియ మించావో, ఎన్ని జూని యర్ కళాశాలలను మంజూరు చేయించావో చెప్పాలని కాపును డిమాండ్ చేశారు.

పాఠశాల వద్ద సెల్ఫీ దిగుతున్న మాజీ మంత్రి కాలవ

జర్నలిస్టుల ఫాదర్ ఫెర్రర్ క్రికెట్ టోర్నీ 28 నుంచి అనంతలో టోర్నీ టీ షర్ట్స్ ఆవిష్కరణ

- జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ తరహా క్రికెట్ టోర్నీ 28న ప్రారంభం - విజేతకు స్వర్గీయ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ట్రోఫీ
- వైట్‌బాల్, కలర్‌డ్రెస్సులతో టోర్నమెంట్ - రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు యూనియన్ మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో

సోమవారం అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూని యన్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్టిటి వ్యవస్థాపకులు ఫాదర్ ఫెర్రర్ చేసిన సేవలకు గుర్తుగా ఆయన పేరు మీదుగా వరుసగా 5వ ఏడాది శ్రీ ఫాదర్ ఫెర్రర్ మెమోరియల్ జిల్లా స్థాయి జర్నలిస్టు ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ షర్ట్స్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపిడబ్ల్యూజేయు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేది నుంచి అనంతపురం పట్టణంలోని ఆర్డిటి ప్రధాన క్రికెట్ స్టేడియంలో టోర్నీ నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏపిడబ్ల్యూజేయు ప్రకటించారు. ఐపిఎల్ తరహాలో జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో గల జర్నలిస్ట్ ఓపెన్ టోర్నమెంట్ కలర్ డ్రెస్సులతో వైట్ బాల్‌తో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్‌లో విజేతకు ఫాదర్ ఫెర్రర్‌తోపాటు ట్రోఫీని అందజే యడం జరుగుతుందని రన్నర్స్ గెలుపొందిన వారికి మూడో స్థానంలో గెలుపొందిన జట్లకు ట్రోఫీలు అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ రాణించిన జర్నలిస్టులకు బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్ ఇతర ప్రత్యేక బహుమతులను కూడా ఇవ్వడం జరుగుతుందని మ చ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లాలలో పని చేస్తున్న వర్కింగ్ జర్న లిస్టు లందరూ ఈ టోర్న మెంట్‌లో పాల్గొని జర్నలిస్టులందరూ ఒకవేదిక మీద ఉండడానికి చేస్తున్న ప్రయత్నంలో అందరూ చేయిచేయి కలపాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయరాజు, శివప్రసాద్ మహబూబ్ బాషా, ధవహుద్, సురేష్‌బాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

మచ్చా రామలింగారెడ్డి

టోర్నీ టీషర్టులను విడుదల చేస్తున్న దృశ్యం

వేగంగా అర్జీలు పరిష్కరించాలి - డిఆర్‌ఒ గాయత్రీదేవి

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో డిఆర్‌ఒ గాయత్రీదేవి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో ఆర్డీఒ గ్రంథి వెంకటేష్, డిప్యూటి కలెక్టర్లు సుధారాణి, ఆనంద్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ ప్రజల నుండి 403 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతగా పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. లబ్దిదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలన్నారు. పెండింగ్ వున్న అర్జీలను గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా రీ ఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరే ట్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్‌ఒ గాయత్రీదేవి, అధికారులు

సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

అనంతపురం సిటీ, డిసెంబర్ 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అనంతపురం నగరంలో అందిస్తున్న ప్రజా సంక్షేమాన్ని నగరాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా నియమితులైన మాజీ కార్పోరేటర్ సాకే పోతులయ్య, జిల్లా కార్యదర్శిగా నియమితులైన చంద్రనాయక్‌లు సోమవారం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి తమను నియమించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బిసి సెస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధి కోసం రాజకీయంగా, ఆర్థికంగా నాలుగున్నరళ్లపాలనలో అత్యధికప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో ఎస్టీలకు చేకూరిన మేలును ఆయా వర్గాల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పోరేటర్ సంపంగి రామాం జినేయులు, వైసీపీ నేతలు నాగార్జునరెడ్డి, చిరంజీవి, గోవిందు, నాగేంద్ర, హుస్సేన్, రాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అనుబంధ కమిటీలలో నియమితులైన పలువురు కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున తరలివ చ్చి ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతను సన్మానిస్తున్న ఎస్టీ సెల్ నేతలు

గ్రామీణ పేదల ఆరోగ్యానికి పెద్ద పీట

తాడిమర్రి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు తక్షణ వైద్య సదుపాయం అందించడానికే వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లను ప్రతి గ్రామ పంచాయితీ కేంద్రంలో ప్రారంభిస్తున్నట్లు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చిల్లవారిపల్లి కాటి కోటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి గురించి కమిటీ వారితో చర్చించి, పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం ఆయన చిల్లవారిపల్లికి వెళ్లి ఇంటింటా జగన్‌ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేసే కరపత్రాలను అందజేసి రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సిపిని గెలిపించాలని తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించి గ్రామాభివృద్ధికి కావాల్సిన పనులపై గ్రామ ప్రజలతో మాట్లాడారు. అనంతరం కురుగుంట్ల గ్రామంలో విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభించి వాటిని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించడానికి డాక్టర్లు ఇక్కడే అందుబాటులో ఉంటారని వైద్య సదుపాయాన్ని తక్షణమే అందేలా చూడాలని ఈ సంద ర్భంగా వైద్య సిబ్బందిని ఆదేశించారు. పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికా రు. ఈ కార్యక్రమ ంలో డిసిఎం హెచ్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ ఎస్ఐసి మాధవరెడ్డి, సాయినాథరెడ్డి, కాంట్రాక్టర్ అశ్వర్థు, విజయ భాస్కర్‌రెడ్డి, వెంకటరమణ, రమణారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటవరధ, మోదు గుల కుంట శివారెడ్డి, అగ్రహారం మాజీ సర్పంచు రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సచివాలయాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సచివాలయాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పెద్దవడుగూరు బూర ్ణకుంట, లక్షుంపల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆయా సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాల యాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాలనలో తీసుకొచ్చిన విప్లవాత్మకమైన మార్పులను వివరించి ప్రభుత్వ పథకాల బ్రోచర్లను ప్రజలకు అందచేయాలని ఎమ్మె ల్యే సూచించారు. అనంతరం ఆయా సచివాలయాల పరిధిలో ని కోన బూర్ణకుంట, ముప్పాల గుత్తి, లక్షుంపల్లి, మల్లేనిపల్లి గ్రామాల్లో పర్యటించి నాయకు లు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పరులసేవే పుట్టుకకు పరమావధి..!

యాడికి(తాడిపత్రి),డిసెంబరు18,ప్రభాతవార్తః పుట్టుకకు పరమావధి పరులసేవేనని సీవీ రమణారెడ్డి నిరూపిస్తున్నారని, సామాజిక సేవలో ముందుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వేములపాడు కూడలిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు సీవీ రమణారెడ్డి కూతురు ప్రియాంక పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన దుస్తల పంపిణీ కార్యక్రమానికి వైద్యులు అప్పయ్యతో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగానే గాక ప్రాంతాలకతీతంగా ఎవరికి ఏ సాయం కావాలన్నా వెంటనే స్పందించే మొదటి వ్యక్తి సీవీ రమణారెడ్డి అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు గాని, తల్లిగాని, తండ్రిగాని లేని విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం నింపాలనే సదుద్దేశంతో సీవీ రమణారెడ్డి వారికి నూతన దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమని వైద్యులు అప్పయ్య పేర్కొన్నారు. ఎన్నోసార్లు ఇక్కడి విద్యార్థినులకు అన్నదాన కార్యక్రమాలు, దోబీఘాట్ ఏర్పాటు, అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతూ బాలికల విద్యపట్ల శ్రద్ధచూపు తున్న సీవీ రమణారెడ్డికి కేజీబీవీ ప్రత్యేకాధికారి నిర్మల, ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కరస్పాండెంట్ రావ ఽకృష్ణ, న్యూ వికాస్ ఉపాధ్యాయ బృందం, సీవీఆర్ అనుచరులు లక్ష్మిరెడ్డి, ప్రసాద్, ఆదినారాయణ, మహేష్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలోని విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేసిన సీవీఆర్

న్యూ వికాస్ పాఠశాలలో ప్రియాంక పుట్టినరోజు వేడుకలు

లాటరీ పద్ధతిలో ఇంటి పట్టాలను కేటాయించిన ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ, కాన్ఫరెన్స్ హాల్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకందగా చేపట్టిన పేదలందరికీ ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగనన్న జన్మదినం డిసెంబర్ 21వ తేది నాడు పేదలకు అందచేయు ఇంటి పట్టాలను సర్వే నెంబర్ 1, 21, 41 అండ్ 1777లలో దాదాపు 2000 మంది పేదలకు అందజేయు ఇంటి పట్టాలను లాటరీ పద్ధతిలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, ఆధ్వర్యంలో లబ్దిదారులకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు అధికారులు, రెవె న్యూ అధికారులు, వైఎస ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో ఇంటి పట్టాలను కేటాయిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

ఒకప్పుడు ఫ్యాక్షన్ గ్రామం నేడు ఆధ్యాత్మిక దైవ కేంద్రం

- వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం మొదలవడంతో మారిన కలగళ్ల గ్రామ తలరాత
- రెండు కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

కూడేరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త

కూడేరు మండలంలోని కలగళ్ల గ్రామం ఒకప్పుడు ఫ్యాక్షన్ గ్రామంగా జిల్లాలోని పేరుగాంచింది. అటువంటి గ్రామం నేడు ఆధ్యాత్మిక దైవ కేంద్రంగా వెదజల్లుతుంది. ఇందులో భాగంగా కలగల్ల గ్రామంలో ఏనుగుల జాడలో వెలసి ఎటువంటి పూజలు ధూప దీప నైవేద్యాలు నోచుకోకుండా దాదాపు 4 వందల సంవత్సరాల నుంచి నిర్మానుష్యంగా, నిర్జీవంగా ఉన్న పురాతన దేవస్థానం అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని పున:నిర్మించి పునరుజ్జీవనం చెయ్య డానికి సాక్షాత్తు శ్రీవేంకటేశ్వర స్వామి మేనల్లుడు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దీక్షలో స్వాములు వారి బిక్ష కావడితో 108 గ్రామాలలో ప్రతి గ్రామంలో గడప గడపకు వెళ్లి మాతాభిక్షాం దేహి అని బిక్షను అర్థించి దన ధ్యాన రూపేణ ఆలయ నిర్మాణమునకు చేస్తున్న కావడి స్వామిని ప్రభాత వార్త కలపడం జరిగింది. ఇందులో భాగంగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఊరు కాని ఊరు అయిన టువంటి కావడి స్వామి కేవలం పాడుబడిన ఆలయాన్ని పునరుద్ధరించాలని దృఢ సంకల్పంతో కలగళ్ల గ్రామం విచ్చేసి గ్రామస్తులందరిని ఒకే తాటిపైకి తెచ్చి ప్రతి ఒక గ్రామాన్ని తిరుగుతూ ఆ గ్రామ వీధుల్లో కావడి మోస్తూ ప్రతి ఒక గడప ముందు మాత బిక్షాందేహి అంటూ నిధులు సేకరిస్తూ రెండు కోట్ల లక్షల అంచనా వ్యయంతో ఆలయ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ రోజు స్వామివారి గర్భగుడి నిర్మాణంలో భాగంగా ఆలయమునకు 1,50,000 విలువచేసే రాతి దూలములు కూడేరు మండలానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున కూడేరు మండలానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అనంతరం భజన కీర్తనలతో దాదాపు పది కిలోమీటర్లు గోవింద నామస్మరణతో కూడేరు ప్రధాన విధులలో భజన కీర్తనలతో నృత్యం చేస్తూ పాదయాత్ర నడుమ కలగళ్ల గ్రామానికి చేరుకున్నాయి. ఇక ఆలయ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని కావడి స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వామి వారి అతి పురాతనమైన ఆలయ ముఖ ద్వారం దృశ్యాలు

జిల్లాకు 5270 బై జ్యూస్ ట్యాబులు మండల కేంద్రాలకు సరఫరా

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకు మొదటి విడతలో 5270 బై జ్యూస్ ట్యాబ్‌లు వచ్చాయని, వీటిని డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబులరెడ్డి, పెద్దపప్పూరు ఎంఈఓ-2 ఓబులపతి కలిసి సోమవారం అన్ని మండల కేంద్రాలకు సరఫరా చేశామని తెలిపారు.

మరికొన్ని మండలాలకు సాయంత్రం డీఈఓ ఆఫీస్ ప్రాంగణంలో ఏడి కృష్ణయ్య చేతుల మీదుగా ట్యాబులను అందజేయడం జరి గింది. జిల్లాలో 8వ తరగతి విద్యార్థులు 22,640 మంది ఉన్నారని తెలి పారు. మొదటి విడతలో వచ్చిన 5270బైజ్యూస్ ట్యాబ్‌లను జిల్లాలోని 31 మండలాలకు 170 చొప్పున అందజేయడం జరిగిందన్నారు. మంగళ వా రం మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు సరఫరా చేస్తామన్నారు. రెండు రోజుల్లో ఎస్‌డి కార్డులు వస్తా యన్నారు. ఈ నెల 21 వ తేది రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అదే రోజు జిల్లా స్థాయిలో కూడా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహి స్తామని, ఆ తర్వాత విడతల వారీగా విద్యార్థులకు పంపిణీ చేస్తామని తెలిపారు.

ఎంఈఓలకు ట్యాబులను అందజేస్తున్న ఎడి కృష్ణయ్య, ఓబులరెడ్డి, ఓబులపతి

ఉద్యోగులను బానిసలుగా చూస్తున్న అనురిమపై చర్యలు తీసుకోండి

- ఉద్యోగ, మానవ హక్కుల సంఘాల నేతలు డిమాండ్
- ఎస్ఇ ఆఫీస్‌లో ఫిర్యాదు చేసిన బాధితులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త

అనంతపురం ఏపీఎస్ డిసిఎల్‌లో అకౌంట్ అధికారిణి అరునిమ ఉద్యోగులను బానిసలుగా చూస్తోందని, సమయపాలన, ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా వ్యక్తిగతంగా తమ ఆఫీస్‌లో పాలన కొనసాగిస్తోంది అని ఆమెపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగ, కమ్యునిస్ట్, మానవహక్కుల పరిరక్షణ కమిటీ నేతలు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సోమవారం ఎస్ఇ కార్యాలయం నందు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉద్యోగుల సెలవు విషయం